ఈ వారం సరసం

# ఆలిమగలు

— వి.ఎం.ఎస్. స్వాతి



బస్సులోంచి బయటికి తొంగి చూసింది విపుల. అప్పుడే బస్సు ఆగడం మూలంగా లోపల్నుంచి దిగేవారు దిగుతున్నారు. వారిని పొంతం దిగనీకుండానే బయట్నుంచి ఎక్కేవారు తోసుకుంటున్నారు.

రద్దీ...రద్దీ...

నానా గోల...

హు! ఇందులో విద్యాధికులు, నిరక్షరాస్యులు ఒకే త్రాసులో తూగుతున్నారు. ఎక్కడుంది డిసిప్లిన్? ఎక్కడుంది [illegible]తం? ఎవరికి వారే ముందుకు తామే లోపలికి చేరుకోవాలి, సీటు సంపాదించాలి. ఎలా సాధ్యమది? ఏదో సినిమాలో చెప్పినట్లు ఈ దేశం బాగుపడదు. అంతే! అంతా దిగి ఎక్కే వాళ్ళు ఎక్కేశాక ఇక బస్సు కదలబోతుందనగా అప్పడు నింపాదిగా దిగ వచ్చులే.. ఈ ధీమాతో అలాగే సీట్లో కూర్చుండిపోయింది విపుల.

ఐదు నిముషాల పాటు కురుక్షేత్ర యుద్ధం హడావిడీ ముగిశాక నిండు గర్భిణిలా ఇక బస్సు కదలబోతుందనగా 'అప్పడు సూట్‌కేసుతో సీట్లోంచి లేచి నిలబడింది తను దిగడానికి.

అసరికే కండక్టర్ ప్యాసింజర్స్‌కు టిక్కెట్స్ పంచ్ చేస్తున్నాడు. "మీరూట్ బస్ ఎక్కబోయి పొరపాటున ఈ బస్ ఎక్కారని తెలుసుకుని దిగుతున్నట్టున్నారు అనబోతు", ఆ మాట నాలుక చివరి దాకా వచ్చీ ఫలానా ఊర్నించి ఆమె అంతకు ముందు ట్రిప్‌లోనే వచ్చినట్లు పోల్చుకున్నాడతను.

'భలేవారే! ఇంతసేపు ఏం చేస్తున్నారు దిగకుండా? ఆశ్చర్యంగా అడిగాడు. లోపల్నించి దిగే వాళ్ళను బయట్నుంచి ఎక్కేవాళ్ళు సరిగ్గా దిగనిస్తున్నారా? ఆ రభసలో దిగే వాళ్ళ ఒళ్ళు హూనమైనట్లేనా? ఇప్పడు చూడండి! ఒళ్ళు నలగడమన్నదే లేక ఎంత లేటుగా వెళ్ళుగలనో, చెప్తి హుందాగా బస్సు దిగుతున్న విపులను చూస్తూ నోరు వెళ్ళ బెట్టాడు కండక్టరు. మాతల్లే! నీలాంటి అతి తెలివి కలిగిన వాళ్ళు నూటికొకరున్నా చాలు మా బస్సుల్లో డిసిప్లిన్ మెయిన్‌టెనెన్స్ చెప్పలేం! ఇక... ఈ స్వగతంతో ఇంటికెళ్ళాక రిఫ్రెష్ అయిన విపుల విషయం భర్తకు చెప్పగానే అతను పడీ పడీ నవ్వాడు.

యూ ఆర్ జీనియస్ విపులా! ఆ బస్సులో అంతా నీకేసి ఎంత మెచ్చుకోలుగా చూసుంటారమకున్నావు...అయాం ప్రౌడ్ ఆఫ్ యు రియల్లీ! భర్త అభినందిస్తుంటే విపుల ఛాతి పొంగింది. అది గమనించాడు కృష్ణ. అక్కడ నీళ్ళు చల్లేసి పొంగుచల్లారడానికి...కళ్ళతోనే చూపించాడు తావు. 'ఎక్కడా' ముందు అర్థం కాలేదామెకు. వెంటనే తన స్థితి తెలిసొచ్చి 'యూ..' సిగ్గుపడి పోతూ అతని గుండెల మీద బాదసాగింది. గుద్దుతున్న ఆమె చేతుల్నలాగే పట్టుకొని కళ్ళల్లోకి కాంక్షగా చూశాడు కృష్ణ. 'సంగతేమిటి సార్?' ఆమెకు అర్థమౌతోంది. భర్త ఆవురావురు మంటున్నాడని.

కాదా మరి...

పుట్టింటి కెళ్ళొచ్చిన తన ఎడబాటు పీరియడ్ పదివాళ్ళాయె...

ఏ మగాడు ఉండగలడు అన్ని రోజులు ఆడ తోడులేక?

అందునా అలై(వై)ఫ్‌కు అలవాటు పడ్డాక...

ఆ మాట కొస్తే తనకు మాత్రం తొందరగాలేదా?

'నీకు ఆకలిగాలేదా?' అతనే గూఢార్థంగా మాట్లాడాలనుకున్నాడు. భర్తను బీట్ చేసింది విపుల. ఎందుకు వేయడం లేదూ? బస్సులో ప్రయాణం చేసి ఆ కుదుపులకు ఒళ్ళు చాలా అలసిపోయింది. ఆకలి ఓ ప్రక్క దంచేస్తుంటే. పదండి పోదాం.

డైనింగ్ టేబుల్ దగ్గరకు...

ఆమె తన మాట కాచ్ చేయలేదనుకున్నాడు కృష్ణ

'అది కాదోయ్! నేననేదీ....అతన్ని మాట పూర్తి చేయనీయలేదు విపుల.

మహా ఏప్పి చెవుతున్నారు. నాకు తెలుసులెండి! అబ్బాయి గారికి తొందరగా ఉందా? మరి ఇన్నాళ్ళు ఏం చేశారో. .. అతని గుండెలపైన ఒదిగింది మురిపెంగా.

'నీ ఫొటో చూస్తూ నీ బట్టలు తాకుతూ, నీ తలవులతోనే భారంగా రోజులు గడువుతున్నానంటే నమ్ము!'

'నాపై ఇంత ప్రేమ కలిగిన వారు పికప్ చేసుకోను బస్టాండ్‌కు రాలేదే. మరి?'

'రావాలనే ఎంతో ప్రయత్నించాను విపులా!, ఓ పార్టీ తగిలి డిస్కషన్స్‌తో రాలేకపోయాను. సారీ!

'ఫర్వాలేదులే! ముందు భోంచేద్దాం పదండి.... తను లేచి నిల్చుంటూ అతని చేయి పట్టుకుంది రమ్మన్నట్లుగా,

' ఆ తర్వాత ? కొంటెగా చూశాడు కృష్ణ

'అదే'!...ముసిముసిగా నవ్వింది విపుల

'అదే'! అంటే?'

'జెను' పాపం! ఏం తెలీదు. పసి వారుగా!..నోట్లో వేలు పెట్టినా కొరకలేరు.

వీరి అన్యోన్యత చూస్తూ వడివయస్కు రాలైన వంట మనిషి, సుబ్బమ్మ సిగ్గుపడి పోయింది.

'పది నాళ్ళ విరహంతో ఎప్పడెప్పడు చేరువౌదామా అని వేగిపోతున్న ఈ జంటకు నేను అడ్డుగా ఉండ కూడదు. ఈ ఉద్దేశ్యంతో 'మీరే వడ్డించుకుంటారా? నేను వెళ్తాను. అవతల పనుంది నాకు'... అంది యజమానురాలినుద్దేశించి.

ఆమె ముఖంలోకి చూసిన విపులకు అర్థమై పోయింది. ఆమె ఎందుకు వెళ్తానంటూందో...

ఆమె ఉన్నా భర్త ఆగేట్లు లేదు. భోజనం చేస్తున్నంతసేపు ఎన్ని చెణుకులో..తనకు తెలిసిందేగా అయ్యగారి పోకిరి తనం!

'సరే! వెళ్ళు...' అంది విపుల, ఆమె వెళ్ళడమే తన పరువు నిలువుకొన్నట్లని ఆ పై తననుకొన్నట్లే కృష్ణ ఆగడాలు అన్నా, ఇన్నా...

'ష్! ఏ సమయాన ఏంటే చేయాలో అవే చెయ్యాలి', వయసు పెరుగుతుందే కాని అబ్బే!' అప్పటికీ కంట్రోల్ చేస్తూనే ఉంది.

'జెను కదూ!' తను మందలించిన ఆ కాసేపు గప్‌చుప్!

మళ్ళీ మామూలే!

'అబ్బ! మీతో వేగలేను బాబూ...' నవ్వేసింది విపుల.

'ఇలా అంటావే కానీ నీతో మాత్రం నేను వేగలేను. ఎక్కడా అని అడగవేం?'

'ఛీ! సిగ్గులేదు మీకసలు...తల తిప్పకొని అందంగా నవ్వుకొంది. విపుల

చిలిపి మాటలు, కొంటె చేష్టలొద్దని పై కతన్ని వారిస్తుంటుందే కానీ అతను చెలరేగుతుంటే తన కెంత హాయిగా ఉంటుందో...

స్త్రీ పుటకాయే...

అతన్లా బయటపడలేదు


భగవంతుని సృష్టిలో ఉన్న మధురిమే ఇంత!

ఆలుమగలను కలిపి వారి రసాస్వాదనలో సృష్టికే వన్నె తెచ్చాడు! ఆడమగ మధ్య దొర్లే రొమాంటిక్ డైలాగ్స్, స్పర్శలు, కొంటె చూపులు..వాహ్వా!

అజరామరం సుమా!

ఇది పొల్లు అన్నవారి విషయంలో ఆత్మవంచనే ముమ్మాటికీ! ●

# వాస్తు సుఖదుఃఖాలు



వాస్తు శాస్త్రమే. కాదనడం లేదు. అయితే ఏది వాస్తు! ఏది కాదు! అని చెప్పలేని పరిస్థితి.

ప్రతీ పేటలోనూ, ప్రతి ఆఫీసులోనూ...అంతెందుకు పది మందిలో పదకొండు మంది వాస్తు 'పరిజ్ఞానం' వున్న వారు పుట్టుకొస్తున్నారు. ఒక వాస్తుశాస్త్రవేత్త చెప్పినట్లే ఇల్లు కట్టుకుంటారు. అయితే మరో శాస్త్రవేత్త వచ్చి 'ఎవడండీ ఈ ఇంటికి వాస్తు చెప్పింది! ఆ తూర్పువైపు వున్న గోడను పడగొట్టి పడమటివైపు కట్టండి. ఇంటిముందు వేసిన బోరు బావిని పూడ్చేసి ఇంటి వెనక ఈశాన్యంలో బోరు వేయండి.' అని జడిపిస్తాడు.

ఈ పెద్దమనిషి చెప్పినట్టు చేసినా ఇంకొకరు వచ్చి మళ్లీ ఏదో వంక చెబుతారు.

ఈ కాలంలో 'వాస్తు' గృహస్తులను భయపెడుతోంది. "వాస్తు ప్రకారం ఇల్లు కట్టాము" అనే తృప్తి దాదాపు ఎవరికీ మిగలడం లేదు.

వాస్తు ప్రకారం ఇల్లు కట్టడం వల్ల కొన్ని శుభాలు జరిగి వుండవచ్చు. కట్టకపోవడం వల్ల కొన్ని నష్టాలు జరిగివుండవచ్చు. శాస్త్రవేత్తలు చెప్పినదల్లా వినడం వల్ల ఆర్థికంగా కొన్ని నష్టాలు జరిగి వుండవచ్చు.

మీ అనుభవాలన్నింటినీ వ్రాసి ఈ కూపన్‌ను కవరుమీద అంటించి మాకు పంపండి

అనుభవాలను పంపవలసిన చిరునామా:

వాస్తు సుఖదుఃఖాలు
ఎడిటర్,
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక
రోడ్‌నెం.8, బంజారాహిల్స్
హైదరాబాద్ 34.